

అమీన్‌పూర్ : ఇంటింటికీ ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



రామచంద్రాపురం : ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న యువకులు



జిన్నారం : నల్తూర్‌లో ఓటర్లను కలిసి కారు గుర్తుకే ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

# మళ్లీ ఎగిరేది గులాబీ జెండానే

- ప్రతిపక్షాలకు ఓటు వేస్తే అంధకారమే
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లోకి భారీ సంఖ్యలో చేరిక



బొల్లారం : ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరుతున్న బీసీ కాలనీకి చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు

రామచంద్రాపురం, నవంబర్ 13 : ప్రతిపక్షాలకు ఓటు వేస్తే రాష్ట్రం అంధకారమవుతదని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. ఆర్సీపురం డివిజన్‌లోని శ్రీనివాస్‌నగర్ కాలనీలో యువకులు భారీ సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం యువకులు ఎమ్మెల్యే, కార్పొరేటర్ పుష్పానగేశ్‌ను భారీ గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, ప్రజా సంక్షేమం మరింత ముందుకు వెళ్లాలంటే బీఆర్ఎస్‌ని తిరిగి అధికారంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పుష్పానగేశ్, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, సర్కిల్ అధ్యక్షుడు పరమేశ్, డివిజన్ అధ్యక్షుడు గోవింద్, ఏఎంసీ డైరెక్టర్ ఐలేశ్, నాయకులు ఆదర్శ్‌రెడ్డి, రాకేశ్, మల్లేశ్, క్రాంతి, శ్రీను, విన్ను, ఇజాజ్, సల్మాన్, అస్లాం, సోహైల్, చాంద్, మహేందర్, నవీన్ పాల్గొన్నారు.

**కాంగ్రెస్, బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు**

పటాన్‌చెరు, నవంబర్ 13: కాంగ్రెస్, బీజేపీలకు చెందిన ఇద్దరు ఉప సర్పంచ్‌లు వారి అనుచరులతో కలిసి బీఆర్ఎస్‌లో చేరారు. సోమవారం పటాన్‌చెరు పట్టణంలోని జీఎమ్మార్ కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే, శాసనమండలి మాజీ చైర్మన్ వీ భూపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కే సత్యనారాయణ, బీఆర్ఎస్ నాయకులు సఫానదేవ్, శంకర్‌యాదవ్ సమక్షంలో నంది గామ ఉప సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీశైలం, ముత్తంగి గ్రామ ఉప సర్పంచ్, బీజేపీ నాయకులు ఎన్ లింగారెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. వారితో పాటు వారి పార్టీల కార్యకర్తలు, అనుచరలు భారీ సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో ఆత్మకమిటీ చైర్మన్ గడీల కుమార్‌గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ ప్రభాకర్‌గుప్తా, దశరథ రెడ్డి, వెంకట్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు పాండు, సర్పంచ్‌లు ఉపేందర్, నాయకులు గోల్కొండ లక్ష్మణ్, గోపాల్, శ్రీనివాస్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

**సంక్షేమం, అభివృద్ధికి ఆకర్షితులై చేరికలు**

బొల్లారం, నవంబర్ 13: నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని బీసీ కాలనీకి చెందిన 50మంది వివిధ పార్టీల కార్యకర్తలు బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారిని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గూడెం మహిపాల్ రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మున్సిపల్ శాఖ అధ్యక్షుడు హనుమంత్ రెడ్డి, కౌన్సిలర్ గోపాలమ్మ, కార్మిక నాయకులు పాల్గొన్నారు.

**కారు గుర్తుకు ఓటు వేస్తేనే తెలంగాణ భవితకు పునాది**

అమీన్‌పూర్, నవంబర్ 13 : అమీన్‌పూర్ మున్సిపాలిటీని 4సంవత్సరాల్లో అన్ని రంగాల్లో మేటిగా నిలిపామని ఎమ్మెల్యే, అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని ఓడీఎఫ్ కాలనీ, లాలా బావి కాలనీ, భరత్ నగర్ కాలనీ, సాయి అంబికా కాలనీ, బృందావన్ టీచర్స్ కాలనీ, ఇండస్ వ్యాలీ హోమ్స్ కాలనీల్లో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

**గ్రామాల్లో ఖాళీ అవుతున్న కాంగ్రెస్**

గుమ్మడిదల, నవంబర్13: ముఖ్యమంత్రి చేస్తున్న అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలు, ఎన్నికల మ్యానిఫెస్టోకు ఆకర్షితులైన వివిధ పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని బొంతపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో ఎమ్మెల్యే సమక్షంలో చేరారు. వీరికి గులాబీ కండువాలను వేసి పార్టీలోకి ఆయన స్వాగతం పలికారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కుమార్‌గౌడ్, ఎంపీపీ సద్ధిప్రవీణావిజయభాస్కర్‌రెడ్డి, సర్పంచ్ ఆలేటి నవీనాశ్రీనివాస్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

**జోరుగా బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం**

జిన్నారం, నవంబర్ 13 : జిన్నారం మండలంలోని నల్తూరు గ్రామ పంచాయతీలో బీఆర్ఎస్ అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డికి మద్దతుగా పార్టీ శ్రేణులు ఇంటింటికీ ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్, రాష్ట్ర యువత నాయకులు వెంకటేశ్‌గౌడ్, మండల శాఖ అధ్యక్షుడు రాజేశ్ పాల్గొన్నారు.

# అభివృద్ధిని వివరించి.. ప్రగతిని కొనసాగించండి



బీఆర్ఎస్ బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

పటాన్ చెరు, నవంబర్ 13 : దశాబ్ద కాలంలో పటాన్‌చెరు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని ప్రతి ఒక్కక్కరికి వివరించి, సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని మళ్లీ ఎన్నికల్లో గెలిపించేలా చైతన్య పరచాలని బిఆర్ఎస్ పటాన్ చెరు అభ్యర్థి, గూడెం మహిపాల్‌రెడ్డి కోరారు. సోమవారం బూత్ స్థాయి సమావేశం నిర్వహించగా ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని 405 బూతుల్లో 3,97,237 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. బూత్ స్థాయి ఏజెంట్లు, కార్యకర్తలు తప్పనిసరిగా ప్రతి ఓటరుని కలిసి పదేళ్ల అభివృద్ధిని సవివరంగా వివరించాలని కోరారు.

ప్రభుత్వంతో పాటు సీఎస్ఆర్, వ్యక్తిగత నిధులతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో గెలిస్తే అమలు చేయబోయే మేనిఫెస్టోను ప్రతి గడపకు అందించాలన్నారు. పదేళ్లపాటు ప్రజలను పట్టించుకోని ప్రతిపక్ష పార్టీల తీరును ఎండగట్టాలని కోరారు. సమన్వయంతో పని చేస్తే లక్ష మెజారిటీతో పటాన్చెరు నియోజకవర్గంలో బిఆర్ఎస్ జెండా ఎగరవేస్తామని తెలిపారు. సమావేశంలో కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, సపానదేవ్, పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్క్రూటినీలో 7 నామినేషన్లు తిరస్కరణ

పటాన్‌చెరు, నవంబర్ 13 : పటాన్‌చెరు ఎన్నికల బరిలో 25 మంది నిలిచారు. సోమవారం పటాన్‌చెరు నియోజకవర్గం నుంచి నామినేషన్ వేసిన అభ్యర్థుల పత్రాలను పరిశీలించిన రిటర్నింగ్ అధికారి, ఎన్నికల సిబ్బంది 25మందిని ఆమోదించారు. ఏడుగురు అభ్యర్థుల పత్రాలను వివిధ కారణాలతో రిజెక్ట్ చేశారు. ప్రధాన పార్టీలనుంచి బీఫామ్ ఇచ్చిన అందరూ అభ్యర్థుల నామినేషన్లు సక్సెస్ అయ్యాయి. ఇండిపెండెంట్‌గా నామినేషన్ వేసిన వరికుప్పల యాదగిరి, గట్టు సత్యనారాయణల నామినేషన్లు తిరస్కారానికి గురయ్యాయి. బీఆర్ఎస్‌నుంచి నామినేషన్ వేసిన గూడెం యాదమ్మ నామినేషన్ రిజెక్ట్ అయ్యింది. బీజేపీ నుంచి వేసిన టీ సంధ్య నామినేషన్, యుగ తులసీ అభ్యర్థి నిఖిల్‌గౌడ్ గోకర్ నామినేషన్, కాంగ్రెస్ నుంచి నామినేషన్ వేసిన కాట సుధా, కమ్యూనిస్ట్ అభ్యర్థి ఎన్ నర్సింహారెడ్డి అధికారులు వివిధ కారణాలతో రిజెక్ట్ చేశారు. ఈ మేరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి దేవూజా వీరి వివరాలను వెల్లడించారు. 25మంది బరిలో ఉన్నారు. వివిధ ప్రధాన పార్టీల కార్యకర్తలు, నాయకులు కూడా ఇండిపెండెంట్లుగా నామినేషన్లు వేయడంతో ఆయా పార్టీలు వారిని బుజ్జగించే పనిలో పడ్డాయి.

## వీరభద్రస్వామి సన్నిధిలో ఎన్నికల పరిశీలకుడు

గుమ్మడిదల, నవంబర్13 : జిల్లాలోని సుప్రసిద్ధ శైవక్షేత్రమైన బొంతపల్లి భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయంలో జిల్లా ఎన్నికల పరిశీలకుడు దయాల్ గంగ్వార్ ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం మండలంలోని వీరన్నగూడెంలోని వీరభద్రస్వామి ఆలయంలో జిల్లా ఎన్నికల పరిశీలకుడు స్వామి వారిని, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అసిస్టెంట్ సోమయ్య, అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేయించారు. వీరితో పాటు సీఐ వేణుగోపాల్, ఎస్సై లక్ష్మారెడ్డి ఉన్నారు.

**బొంతపల్లి, అన్నారం పోలింగ్ స్టేషన్లను పరిశీలన**

మండలంలోని పారిశ్రామికవాడైన బొంతపల్లి పంచాయతీని, అన్నారం పంచాయతీలో పోలింగ్ స్టేషన్లను జిల్లా ఎన్నికల పరిశీలకుడు దయాల్‌గంగ్వార్ పరిశీలించారు. ఎన్నికల అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా కృషి చేయాలని కోరారు.



గుమ్మడిదల : బొంతపల్లి వీరభద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న జిల్లా ఎన్నికల పరిశీలకుడు దయాల్‌గంగ్వార్

## జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థి

పుల్కల్, నవంబర్ 13: జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు మండలంలోని బస్వాపూర్ మోడల్‌స్కూల్‌లో ద్వితీయ సంవత్సరం చదివే విద్యార్థి సౌజన్‌బాబు ఎంపికయ్యాడని ఆ కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి హెప్సిభా, పీడి రాజు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల క్రీడ సమాఖ్య ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో సిద్దిపేటలో నిర్వహించిన అండర్ 19 వాలీబాల్ పోటీలో సౌజన్‌బాబు ఉత్తమ ప్రతిభ కనబర్చి ఎంపికయ్యాడన్నారు. వచ్చే నెల గుజరాత్‌లో జరిగే జాతీయస్థాయి పోటీలకు సౌజన్‌బాబు ఎంపిక కావడంపై మేము ఎంతో సంతోషిస్తున్నామని పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి హెప్సిభా తెలిపారు.

## మరోమారు భూపాల్‌రెడ్డి గెలుపు ఖాయం

కంగ్టి, నవంబర్ 13 : ఈనెల 30న జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి గెలుపు ఖాయమని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి విజయ్‌పాల్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్‌లో చేరిన తరువాత మొదటిసారిగా ఆదివారం కంగ్టి మండలంలోని తడ్కల్, జమ్గి(కె) గ్రామాల్లో ఆయన తన ముఖ్య అనుచరులు, బీఆర్ఎస్ కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసంక్షేమమే ధ్యేయంగా దూసుకెళ్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మళ్లీ అధికారంలోకి తీసుకురావాలని సూచించారు. నారాయణఖేడ్ ఎమ్మెల్యేగా భూపాల్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలువడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆత్మడైరెక్టర్ రమేశ్‌దర్జీ, అంజయ్యాచారి పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్యే విజయ్‌పాల్‌రెడ్డికి శాలువాతో సత్కరిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు